క్లుప్తంగా

విద్యారంగంలో సమూల మార్పులు



మక్బూల్ అహ్మద్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న విద్యార్థి విభాగం నాయకులు

కదిరి అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొచ్చి, పేదలకు నాణ్యమైన విద్య అందిస్తున్నారని విద్యార్థి విభాగం నాయకులు అన్నారు. గురువారం వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను ఆ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా మరోసారి గెలిపించుకుంటామన్నారు. అంతకు మునుపు పార్టీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డిని ఆయన స్వగృహంలో వారు కలిశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పవన్ కుమార్, రాఘవేంద్ర,చంద్ర, పవన్, గురుబాషాతో పాటు పలువురు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

నల్లచెరువు: స్థానిక పెట్రోల్ బంక్ సమీపంలో గురువారం రెండు ద్విచక్ర ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాలు.. కె.పూలకుంటకు చెందిన లక్ష్మన్న స్థానిక పెట్రోల్ కోసం రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో ఎదురుగా మదనపల్లి వైపు నుంచి వచ్చిన ప్రతాప్‌నాయక్ ద్విచక్ర వాహనంతో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో లక్ష్మన్నకు రెండు కాళ్లు విరిగాయి. మరో ద్విచక్ర వాహనదారుడు ప్రతాప్ నాయక్ స్వల్పంగా గాయపడ్డాడు. స్థానికులు గాయపడిన ఇద్దరినీ ఆస్పత్రికి తరలించారు.

శ్రీవారికి వెండి గంగాళం సమర్పణ



వెండి గంగాళాన్ని అందిస్తున్న దృశ్యం

తనకల్లు: తిరుమల వేంకటేశ్వరస్వామికి ప్రముఖ పారిశ్రామికవేత్త, వైఎస్సార్ సీపీ నాయకుడు ఎంజీ రెడ్డి వెండి గంగాళాన్ని అందించారు. ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి తో కలిసి ఎంజీ రెడ్డి, కుటుంబ సభ్యులు తిరుమలలో శ్రీవారిని గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రూ.5.9 లక్షలు విలువైన (6.7 కిలోలు) వెండి గంగాళాన్ని కలియుగ వేంకటేశ్వరుడికి సమర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వినోద్‌కుమార్, సమరసింహారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు



గర్భిణులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

పుట్టపర్తి: ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని డాక్టర్ సురేష్ పేర్కొన్నారు. గురువారం బుక్కపట్నం ప్రభుత్వాస్పత్రిలో గర్భిణులకు వైద్య చికిత్సలు చేశారు. వైద్యాధికారులు మాట్లాడుతూ.. పౌష్టికాహార లోపాన్ని తగ్గించుకోవడం ద్వారా సుఖ ప్రసవాలు జరగడమే కాకుండా తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. రామగిరి మండలం, కొత్తగాదిగుంట గ్రామానికి చెందిన శ్రీ అవధూత మాదన్నస్వామి ట్రస్టు ఆధ్వర్యంలో 60 మంది గర్భిణులకు అన్నదానం చేశారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందిస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సునీల్‌కుమార్, సూపర్‌వైజర్ శాంతి, మానస, తదితరులు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోండి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జౌళీ శాఖ ఏడీ రమేష్, చేనేత నాయకులు

పుట్టపర్తి టౌన్: నేతన్నల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జౌళీ శాఖ ఏడీ రమేష్ పేర్కొన్నారు. గురువారం చేనేత జౌళి శాఖ కార్యాలయంలో చేనేత కార్మికులు సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో చేనేత అభివృద్ధి అధికారి వెంకటరమణ, సహాయ అధికారి విజయానంద్, ఈశ్వరయ్య, పవన్‌కుమార్, కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్మోహన్, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు దశరథ, మార్కండేయ, కొండప్ప, రామకృష్ణ, అశ్వర్థప్ప, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జెండా మరోసారి ఎగరేద్దాం

- కదిరి సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్

నల్లచెరువు: వైఎస్సార్‌సీపీ కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేసి కదిరి గడ్డపై ముచ్చటగా మూడోసారి వైఎస్సార్‌సీపీ ఎండా ఎగరవేద్దామని కదిరి సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్, సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం నల్లచెరువు మండలంలో ఆయన సమన్వయకర్త హోదాలో మక్బూల్ పర్యటించారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్థానిక వైఎస్సార్ సర్కిల్లోని వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులర్పించిన అనంతరం, ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక న్యాయం పాటించి, కదిరికి అసెంబ్లీ స్థానానికి ఇన్‌చార్జ్ మైనార్టీకి కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. మైనార్టీలపై జగనన్నకు ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమన్వయంతో కదిరిలో వరుసగా మూడోసారి వైఎస్సార్‌సీపీ ఎండా ఎగరవేద్దామన్నారు. కదిరి అసెంబ్లీ స్థానాన్ని అత్యధిక మెజారీతో గెలిపించి, జగనన్నకు బహుమతిగా అందించాలన్నారు. అనంతరం వైఎస్సార్ కూడలి నుంచి ఎస్సీ కాలనీ వరకూ కార్యకర్తలతో కలిసి భారీ నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథనాయుడు, నాయకుడు బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచులు పంచతర్నమ్మ, యూసుఫ్, బికారిసాబ్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మదేవి, టెంపుల్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ముస్తఫా, నాయకులు శ్రీధర్‌రెడ్డి, రామ్‌కిశోర్‌రెడ్డి, శ్రీనివాసులు, బావాఖాన్, కరీం, లక్ష్మీపతి యాదవ్, దొడ్డప్ప, రామాంజనేయులు, సూర్యనారాయణరెడ్డి, శ్రీకంఠరెడ్డి, మధు, సమీఉల్లా, రామిరెడ్డి, శంకర్, నజీర్, ఉత్తన్న, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీకి భారీగా తరలివచ్చిన కార్యకర్తలు



సమావేశంలో మాట్లాడుతున్న సమన్వయకర్త మక్బూల్ అహ్మద్

పార్టీ విజయానికి సమష్టిగా కృషి చేద్దాం

ఎన్‌పీకుంట: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కదిరి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ముచ్చటగా మూడోసారి విజయఢంకా మోగించడానికి పార్టీశ్రేణులు సమష్టిగా కృషి చేద్దామని కదిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ పిలుపునిచ్చారు. గురువారం మొదటి సారి సమన్వయకర్త హోదాలో మండలానికి వచ్చిన మక్బూల్‌అహ్మద్‌కు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. స్థానిక బస్టాండ్ కూడలివద్దనున్న మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనపై ఎంతో నమ్మకం ఉంచి, కదిరి నియోజకవర్గం సమన్వయకర్తగా నియమించారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు తనకు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని కోరారు. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారన్నారు. ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసి, దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. ముస్లిం మైనార్టీలను టీడీపీ కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుందన్నారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించి, వారి జీవితాలలో వెలుగులు నింపారన్నారు. తండ్రికి తగ్గ తనయుడిలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీలకు రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అనంతరం రాష్ట్ర సీఈసీ సభ్యులు పూలశ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కొందరు గిట్టని వాళ్లు మగ్బూల్‌అహ్మద్ నాన్‌లోకల్ అని ప్రచారం చేయడం సరికాదన్నారు. మగ్బూల్‌అహ్మద్ విద్యాభ్యాసం కదిరిలోనే సాగిందని, ఇక్కడి మసీదుల్లోనే నమాజ్ చదివారని వివరించారు. రానున్న ఎన్నికలలో కదిరి నియోజకవర్గం సీటును గెలిచి జగనన్నకు బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణనాయుడు, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, సర్పంచులు అంజనమ్మ, విష్ణుమూర్తి, నాగమునీశ్వరనాయుడు, రామాంజులురెడ్డి, వెంకటేష్, వాటర్‌షెడ్ చైర్మన్లు ఓబుళరెడ్డి, కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ సామిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, తిరుమలనాయుడు, షామీర్‌బాషా, అస్లాం, అల్లాబక్షు, బాబ్జాన్, మునవర్‌బాషా, రంగారెడ్డి, రామచంద్ర, ఆటో కిష్టా, అనిల్‌నాయుడు, రెడ్డప్ప, కరుణాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఈశ్వర్‌నాయక్, శేఖర్‌నాయుడు, ఉపసర్పంచులు నబీసాబ్, సోమిరెడ్డి, గ్రామ కన్వీనర్ వెంకటేశ్వర్లు బీసీసెల్ ఆదెప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

నేడు 'సామాజిక సమతా సంకల్పం'

బత్తలపల్లి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ శుక్రవారం సామాజిక సమతా సంకల్పం కార్యక్రమం నిర్వహించాలని ఎంపీడీఓ కార్యాలయ ఏఓ శ్రీదేవి గురువారం కోరారు. ఈ నెల 19న విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రారంభిస్తారన్నారు. ఈసందర్భాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రతి సచివాలయంలోనూ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాలని సూచించారు.

ఇంటింటా శ్రీరాముడి అక్షింతల పంపిణీ



అక్షింతలు పంపిణీ చేస్తున్న భజన బృందం సభ్యులు

కనగానపల్లి: మండలంలోని మామిళ్లపల్లి గ్రామంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను భక్తులు గురువారం ఇంటింటా పంపిణీ చేశారు. గ్రామంలోని భజన బృందం సభ్యులు శ్రీరామ కీర్తనలను పాడుకుంటూ ఊరేగింపుగా వెళ్లి, వీటిని భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సీతారామాంజనేయ భజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

పావగడ: దొమ్మతమరి గ్రామ సమీపంలోని చెరువు కట్ట వద్ద గురువారం రాత్రి సుమారు 8 గంటల ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. మడకశిర మండలం ఆర్ అనంతపురం గ్రామానికి చెందిన ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. దొమ్మతమరి గ్రామం నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళ్తున్న యువకుడిని ఎదురుగా వస్తున్న మరో బైకు ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ గురునాథ్ తెలిపారు.

ఉద్యోగుల క్రమబద్ధీకరణలో పైరవీలను నమ్మొద్దు

ప్రశాంతి నిలయం: రాష్ట్ర ప్రభుత్వం 2014 జూన్ 2వ తేదీ నాటికి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా ప్రభుత్వ శాఖల పరిధిలో పని చేస్తూ అర్హులైన వారందనీ రెగ్యులరైజ్ చేస్తామని ఇటీవల ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ నిబంధనల మేరకే రెగ్యులరైజ్ చేయడం జరుగుతుందని డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి గురువారం ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ విషయంలో ఎటువంటి పైరవీలను నమ్మవద్దని సూచించారు. నిబంధనలకు లోబడి పని చేస్తున్న వారిని మాత్రమే రెగ్యులరైజ్ చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఎవరైనా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో పైరవీలు చేస్తామని నమ్మబలికితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

నేడు మాల్యవంతంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

బత్తలపల్లి: మండలంలోని మాల్యవంతం గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కార్యాలయ ఏఓ శ్రీదేవి తెలిపారు. మాల్యవంతం ఎంపీపీ పాఠశాల ఆవరణలో వైద్యులు రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. కార్యక్రమానికి ఎంపీపీ, జెడ్పీటీసీతో పాటు ప్రజా ప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది హాజరవుతున్నట్లు తెలిపారు. పంచాయతీ పరిధిలోని ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గ్రామాల్లో 'వికసిత భారత్ సంకల్ప యాత్ర'

అమడగూరు: మండలంలోని పూలకుంటపల్లి, తుమ్మల గ్రామ సచివాలయాల్లో గురువారం వికసిత భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలన్నారు. వికసిత భారత్ సంకల్పయాత్ర విధి విధానాలను తెలియజేశారు. అలాగే శుక్రవారం గుండువారిపల్లి, అమడగూరు, 13న చీకిరేవులపల్లి, చినగానిపల్లి, జౌకలకొత్తపల్లి, 14న కొట్టువారిపల్లి, కస్సముద్రం, మహమ్మదాబాద్ సచివాలయాల్లో సంకల్ప యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొనాలని ఎంపీడీఓ మునెప్ప పేర్కొన్నారు.

వడ్డే ఓబన్నకు ఘన నివాళి

పుట్టపర్తి టౌన్: కొత్తచెరువు మండల కేంద్రంలో స్వాతంత్య్ర సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతిని జరుపుకున్నారు. మాజీ రెస్కో ఎండీ దుద్దుకుంట వెంకటరామిరెడ్డి వడ్డెర కులస్తులతో కలిసి ఓబన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గాయత్రి, రెడ్డెప్ప రెడ్డి, వైస్ ఎంపీపీ సరళ, జెడ్పీటీసీ గంగాదేవి శంకర్, మండల కన్వీనర్ జగన్ మోహన్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ భాస్కర్, సర్పంచ్ రాధానాగరాజు, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సోముశేఖర్‌రెడ్డి, వక్ఫ్ బోర్డు జిల్లా ఉపాధ్యక్షుడు షాన్‌షెట్, ఎంపీటీసీ రఫీ, నాయకులు దాల్‌మిల్‌సూరి, వడ్డె వెంకటరాముడు, శ్రీనా, ఫణి, పాపన్న, పెద్దన్న ప్రకాశ్, చెంద్రాయుడు, బళ్ళారి బాబు, యల్లప్ప, దండగులు శ్రీనా, తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: రేనాటి వీరుడు, తొలి స్వాతంత్య్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను వడ్డెర సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలో రాష్ట్ర వడ్డెర యువ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు గోగుల మూర్తి వడ్డే ఓబన్న చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ ప్రభుత్వం అప్పట్లో ప్రజల నుంచి పీడించి శిస్తు వసూలు చేస్తుండగా, ఓబన్న వారితో వీరోచితంగా పోరాడారన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరాముడు, మంజుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, వడ్డెర సంఘం నాయకులు

వడ్డే ఓబన్నకు నివాళి

నల్లమాడ: మండల కేంద్రంలో గురువారం స్వాతంత్య్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని జరుపుకున్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. స్వాతంత్య్ర సమరంలో ఓబన్న కీలకపాత్ర పోషించారన్నారు. ఆయన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, పంచిపెట్టారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు జయరాం, జయచంద్ర మోహన్, సుధాకర్, జరిపిటి రవీంద్ర, రామప్ప, చంద్ర, ప్రతాప్, రమణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

కనగానపల్లి/ఆత్మకూరు: రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని ఎమ్మెల్యే సోదరులు, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నేతలు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం తోపుదుర్తి గ్రామంలో వారు కనగానపల్లి మండల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే సోదరులు మాట్లాడుతూ ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాతా రాప్తాడు నియోజకవర్గాన్ని ఫ్యాక్షన్, వర్గ రాజకీయాలకు దూరంగా అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. గతంలో ఇక్కడ పదేళ్లు ఎమ్మెల్యేగా, ఐదేళ్ల మంత్రిగా పనిచేసిన పరిటాల సునీత ఈ ప్రాంత అభివృద్ధి గురించి ఏ మాత్రమూ పట్టించుకోలేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత కుల, మత, రాజకీయాలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలను అందించటంతో పాటు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. రాప్తాడులో వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవటంతో పాటు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఇందుకు గ్రామాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా పనిచేయాలని కోరారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, ఎంపీపీ భాగ్యమ్మ భర్త నాగముని, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్, నాయకులు సుధీర్‌రెడ్డి, ముత్యాలు, పెద్దిరెడ్డి, రవి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి

అయోధ్య రామయ్య అక్షింతల అందజేత

ధర్మవరం అర్బన్: అయోధ్య రామయ్య అక్షింతలను విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పులిచెర్ల వేణుగోపాల్ గురువారం డీఎస్పీ శ్రీనివాసులుకు అందించారు. ఈనెల 22న అయోధ్యలో శ్రీరాముల ప్రాణప్రతిష్ఠ సమయంలో సాయంత్రం ఇంటి ముందు 5 దీపాలు వెలిగించాలని, ఇచ్చిన పవిత్ర అక్షింతలను రాముని ఆశీర్వాదంగా తలపై వేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి కుటుంబానికి శ్రీరాముని పవిత్ర అక్షింతలు, తాలయం నమూనా చిత్రపటం, ప్రాణ ప్రతిష్ఠ ఆహ్వాన పత్రం అందించామని తెలిపారు. కార్యక్రమంలో కోన కన్యాశ్రమం స్వామిజీ, ఆర్‌ఎస్‌ఎస్ ధర్మవరం ఖండ కార్యవాహ అన్నం అరవింద్, రాప్తాటి రాము, దూలెప్ప, కృష్ణ, వెంగముని, కృష్ణప్రసాద్, హరి, సూర్యనారాయణ, గిరిధర్, నాగరాజు, సూర్యనారాయణ, నిరంజన్‌కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.



అక్షింతలను డీఎస్పీ శ్రీనివాసులుకు అందిస్తున్న దృశ్యం

సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

ధర్మవరం అర్బన్: భారతీయ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలని షిర్డీసాయి బాబా సేవా సమితి అధ్యక్షుడు సూర్యప్రకాష్, కోశాధికారి హేమంత్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని సాయినగర్ షిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం సాయిబాబా విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను హిందువులందరూ సంప్రదాయంగా జరుపుకునే అతిపెద్ద పండుగ అన్నారు. ముగ్గుల పోటీల్లో 40 మంది మహిళలు పాల్గొనగా తొలి మూడు స్థానాల్లో నిలిచిన కళావతి, శ్రావణి, జస్మితకు బహుమతులు అందించారు.



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

రూ.10 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత



పోస్టల్ బీమా క్లెయిమ్ చెక్కు అందజేస్తున్న దృశ్యం

హిందూపురం: పోస్టల్ బీమా ద్వారా ప్రమాద బీమా సహాయం రూ.10 లక్షల మొదటి క్లెయిమ్ హిందూపూర్ డివిజన్‌లో పరిష్కారం అయ్యిందని పోస్టల్ సూపరింటెండెంట్ రమా శంకర్ తెలిపారు. రూ.399 బీమా సదుపాయాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో హెడ్ పోస్టమాస్టర్ మార్కండేయులు, ఐపీపీబీ చీఫ్ మేనేజర్ సునీల్ కుమార్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ మల్లికార్జున, కృష్ణ, కళ్యాణ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

పుట్టపర్తి టౌన్: మున్సిపాలిటీ పరిధిలో 17వ వార్డు బీడుపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు ఓబుళరెడ్డి, లోకనాథ్‌రెడ్డి తండ్రి శంకర్ రెడ్డి (75) బ్రెయిన్ స్ట్రోక్‌తో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న దుద్దుకుంట వెంకటరామిరెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. శంకర్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళర్పించారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, మాజీ నెడ్ క్యాబ్ డైరెక్టర్ మాధవ రెడ్డి, దాసిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, మరళీకృష్ణా రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

విధుల్లో చేరిన కార్మికులు

మడకశిర: మున్సిపాలిటీ పరిధిలోని కార్మికులు గురువారం విధుల్లో చేరారు. ప్రభుత్వం తమ డిమాండ్ల పరిష్కారానికి సానుకూలంగా స్పందించడంతో మున్సిపల్ కార్మికులు సమ్మె విరమించారు. కార్మికుల సమ్మెతో మున్సిపాలిటీ పరిధిలో కొన్ని రోజులుగా పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని కార్మికులు తొలగించారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

ధర్మవరం రూరల్: పోతుకుంట గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పర్యటించనున్నట్లు ఆ పార్టీ నాయకులు గుర్రం శ్రీనివాస రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం చేయనున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గృహ సారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

నేడు మండల మీట్

ముదిగుబ్బ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కవిరాజ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలని కోరారు.

ఆరుగురిపై కేసు నమోదు

కదిరి టౌన్: పట్టణంలోని రాయచోటి రోడ్డు మశానం పేటకు చెందిన పటాన్ బీబీజాన్‌ను నిర్బంధించి ఆస్తి రాయించాలని బెదిరించిన ఆరుగురిపై పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పట్టణ సీఐ నారాయణరెడ్డి తెలిపిన మేరకు.. మశానం పేటకు చెందిన పటాన్ బీబీజాన్‌కు తన తల్లి పులగంపల్లి గ్రామంలో 2.30 ఎకరాల భూమి రాసి ఇచ్చింది. భూమి రాసివ్వడం అన్నదమ్ములకు ఇష్టంలేదు. దీంతో ఆమెను బక్షు, చందు, ఇమ్రాన్‌ఖాన్, పర్వీన్, మున్నీ, ముంతాజ్ అనే ఆరుగురు ఆటోలో ముత్యాలచెరువు గ్రామానికి తీసుకెళ్లి, నిర్బంధించారు. ఆస్తి తిరిగి రాసివ్వాలని దాడి చేసి, బెదిరించారు. బాధితురాలు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

నేడు సీసీ రోడ్డు ప్రారంభం

ఎన్‌పీకుంట: మండల పరిధిలోని బందారుచెట్లపల్లి (ఎగువపల్లి) గ్రామానికి నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును శుక్రవారం ప్రారంభించనున్నట్లు ఎంపీపీ ఈటెరాము, మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. మండల జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధశాఖల కన్వీనర్లు హాజరుకావాలని కోరారు.

సర్వజనాస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స



పేషంట్‌తో సూపరింటెండెంట్, సర్జరీ వైద్యులు

అనంతపురం మెడికల్: ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేశారు. వివరాలను గురువారం సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వర రావు, సర్జరీ విభాగాధిపతి డాక్టర్ రామస్వామి నాయక్ తెలియజేశారు. ఉరవకొండ మండలం రాకెట్ల తండాకు చెందిన వెంకటేష్‌నాయక్ గత నెలలో కరెంటు షాక్‌తో చెట్టుపై నుంచి కింద పడ్డాడు. ఆయాసం, మెడ నొప్పితో ఆస్పత్రిలో చేరాడు. అన్ని పరీక్షలు నిర్వహించిన వైద్యులు..పేగుకు రంధ్రం పడినట్లు గుర్తించారు. దీంతో సర్జరీ విభాగాధిపతి డాక్టర్ రామస్వామి నాయక్, అనస్తీషియా విభాగం ప్రొఫెసర్ డాక్టర్ నవీన్‌కుమార్ బృందం వెంకటేష్ నాయక్‌కు అధునాతన అనస్తీషియా పద్ధతిలో ప్లెయిన్ బ్లాక్స్ ఇచ్చి అత్యవసర ల్యాప్రొటమీను విజయవంతం చేశారు. ప్రైవేట్‌గా ఇలాంటి సర్జరీ చేయాలంటే రూ.6 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి

మడకశిర: విజయవాడలో ఈనెల 19న జరగనున్న అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వక్తలు కోరారు. గురువారం కొత్త ఎస్సీ కాలనీ వార్డు సచివాలయం పరిధిలో అంబేడ్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి సచివాలయం నుంచి ఐదుగురు చొప్పున విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నజీర్, జేసీఎస్ కన్వీనర్ విక్రమ్, నాయకులు జయరాజు, కౌన్సిలర్ దాసప్ప, ఈశ్వర్, చంద్రశేఖర్, శ్రీనివాసులు, రవీంద్రారెడ్డి, చిన్నప్పరెడ్డి, నర్సిరెడ్డి, నవీన్, చిరు, రాజు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ధర్మవరం డివిజన్
9912220727, 9912220726, 9010593486